ఉత్తమ సేవలతోనే గుర్తింపు

విశాలాంధ్ర - కవిటి: ఉత్తమ సేవల ద్వారానే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం కవిటి ఎంపీడీవో కార్యాలయంలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన ఎంపీడీవో పి.సూర్యనారాయణ, జూనియర్ అసిస్టెంటు వినోద్ మహాపాత్రో, టైపిస్టు రాజేష్‌లను పంచాయతీ కార్యదర్శిలు, కార్యాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వారు ప్రజలకు చేసిన వివిధ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస రెడ్డి, ఈవోపీఆర్డీ శివాజీ పాణిగ్రహి, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, కవిటి మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు లక్ష్మణరావు, సర్పంచులు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర - జలుమూరు: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు, ఇతర సిబ్బందికి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.అప్పలనాయుడు తెలిపారు. అదేవిధంగా 13వ తేదీ బుధవారం ప్రజాప్రతినిధులు, ఎంపీపీ, ఇతరులకు ప్రత్యేక అవగాహన సదస్సు శిక్షణ ఉంటుందని తెలిపారు.

అల్లినగరంలో చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: మండలంలోని అల్లినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రలేఖనం పోటీలు సోమవారం నిర్వహించారు. 3 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించామని పాఠశాల హెచ్ఎం పార్థసారథి, డ్రాయింగ్ టీచర్ ఎల్ఎస్ కేపీ ప్రకాష్ తెలిపారు. ఈ పోటీలను గ్రామ పెద్దల సహకారంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. విజేతలకు ఈ నెల 14న బహుమతులు అందజేస్తామన్నారు.

ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర - నందిగాం: మండలం పెద్ద తామరపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మొదట విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. కలాం అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్ అని అతని బిరుదు అబుల్ కలాం అని విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయుడు గున్నయ్య విశదీకరించారు. కలాం వేషధారణలో నాలుగో తరగతి విద్యార్థి మనోజ్ పలువురిని ఆకట్టుకున్నారు.

ఎడిటోరియా ఫార్మా ప్రమాదంలో కార్మికురాలు మృతి

విశాలాంధ్ర - రణస్థలం: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం పైడిభీమవరం పారిశ్రామిక వాడలో ఎడిటోరియా ఫార్మా (అరబిందో ఫార్మా) పెన్సిలిన్ ప్లాంట్లో క్యాంటిన్‌లో పని చేస్తున్న కార్మికురాలు దోర రామలక్ష్మి (40) విజయనగరం లిఫ్ట్ వద్ద శుభ్రం చేస్తుండగా లిఫ్ట్ ప్రమాదంలో మృతి చెందారు. మృతదేహాన్ని విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని యాజమాన్యాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వలన ఏదో ఒక రకమైన ప్రమాదం జరుగుతూ కార్మికులు చనిపోతున్నారన్నారు. ఫార్మా, రసాయన పరిశ్రమలలో ప్రభుత్వం సేఫ్టీ ఆడిట్ నిర్వహించి, కార్మికుల భద్రతకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.

ఎంఎస్ఎన్ హైస్కూల్లో అబుల్ కలాం జయంతి

విశాలాంధ్ర - జలుమూరు: మండలం చల్లవానిపేట జంక్షన్ సమీపంలో గల ఎంఎస్ఎన్ హైస్కూల్లో సోమవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడి సత్యనారాయణ అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తీరంలో ఫిష్ షోర్ షెల్టర్లు నిర్మించాలి

కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేసిన మత్స్యకారులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం తీరంలో ఫిష్ షోర్ షెల్టర్లను నిర్మించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు మరువాడ, మేఘవరం, లింగూడు తదితర పంచాయితీలకు చెందిన పలువురు మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కింజరాపు ఎర్రన్నాయుడు 20 సంవత్సరాలు క్రితం తీర ప్రాంత మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆ దరఖాస్తులో పేర్కొన్నారు. అప్పట్లో తీర ప్రాంత మత్స్యకారుల కోసం ఫిష్ షోర్ షెల్టర్లు, ఫిష్ ప్లాట్ ఫారంలు నిర్మించారని, అవి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పించి, షోర్ షెల్టర్లు, ఫిష్ ప్లాట్ ఫారాలు నిర్మించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మత్స్యకార నాయకులు సూరాడ ధనరాజ్, సూరాడ దాశరాజు, వంక సోమేశ్వరరావు, శ్రీరంగం రాజులు, మోస శ్రీరాములు, చొక్కరి కృష్ణారావు, శ్రీరంగం యర్రయ్య, సూరాడ చిన ధనరాజ్ ఉన్నారు.

విద్యారంగానికి అబుల్ కలామ్ సేవలు మరువలేనివి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశ విద్యా రంగానికి అందించిన సేవలు ఎంతో విలువైనవని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ విద్యా దినోత్సవం, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వివిధ అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలు పరిష్కారానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం క్రిస్టియన్ మైనార్టీ ప్రతినిధులు శ్మశాన వాటికలకు సంబంధించి స్థలము ప్రహరీ నిర్మాణాలకు సహకరించవలసిందిగా కోరారు. అలాగే జిల్లాలో రెండు మదర్సాలు ఉన్నాయని వాటిలో ఉన్న పిల్లలకు ఉచిత రేషన్ వచ్చే విధంగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వెంకటేశ్వరరావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి సూర్యనారాయణ, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సాదిక్ షేక్, ముస్లిం నాయకులు షేక్ నిజాముద్దీన్, బహదూర్ బాషా, సయ్యద్ సిలార్, షేక్ మొహమ్మద్ గౌస్, ఎండి రఫీ, షేక్ మదీనా, షేక్ మస్తాన్, సయ్యద్ నాగు, షేక్ అబ్బు, అబ్దుల్ గఫార్ ఖాన్, మహమ్మద్ అబ్దుల్ రజాక్, జోసఫ్ దేనియల్ గోడి, డాక్టర్ జాన్ జీవన్, బిషప్ బర్నబాస్, ఆర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల వద్ద అర్జీలు అందించండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకటరావు

విశాలాంధ్ర - మెళియాపుట్టి: ఇళ్లస్థలాలు రాని పేదవారికి ఇళ్ల స్థలాలు మంజూరు, ఇళ్ల నిర్మాణం కోసం సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే కార్యక్రమం చేపడుతున్నట్టు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకట్రావు పిలుపునిచ్చారు. మండలంలో గల మురికింటిభద్ర గ్రామంలో యడ్ల వీధిలో సోమవారం ఇంటి స్థలాలు తదితర అంశాలపై ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాస యోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని తెలియజేస్తునే అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదన్నారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చినట్లు తెలియజేసినప్పటికీ ఆ స్థలాల పట్ల చాలామంది సుముఖత చూపలేదని, ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా లక్ష 80 వేలు మాత్రమే ప్రకటించారన్నారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేని పేదలెవ్వరూ ఆ ఇంటి నిర్మాణలు చేపట్టకపోవ డంతో వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందిని, ఆ ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమేనన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటుచేసిన లే-అవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించి రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇప్పటికే పట్టణాల్లో 1 సెంటు పట్టా ఉన్నవారు 2 సెంట్ల కొరకు, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లకు పైబడి పట్టా ఉన్నవారు 3 సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలని, ఇళ్లస్థలాలు లేనివారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో పాల్గొని జయప్రదం కోరారు.

త్వరలోనే కొత్త స్టాక్ అందిస్తాం

- అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన పీఓ శోభారాణి

విశాలాంధ్ర - టెక్కలి: ముక్కలు ముక్కలుగా విరిగిపోతున్న అంగన్వాడి పౌష్టిక పాలు అని విశాలాంధ్ర పత్రికలో వచ్చిన కథనానికి సోమవారం స్పందన లభించింది. మండల కేంద్రంలో ఉన్న టెక్కలి సెక్టర్ పరిధిలో ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస నగర్, ఆదిఆంధ్ర వీధి 1,2 అంగన్వాడి కేంద్రాలను సోమవారం ఐసీడీఎస్ పీఓ శోభారాణి పరిశీలించారు. అనంతరం కేంద్రాలలో ఉన్న చిన్నారులు, గర్భిణీలు, బాలింతలతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఏ నెలలో మీకు ఈ పాలు ప్యాకెట్లను ఇచ్చారని, ఎలా పోతున్నాయని అడిగి తెలుసుకున్నారు. నెలవారి ఇచ్చిన పాలు ప్యాకెట్‌లో ఒక ప్యాకెట్ వాడగా పాలు పూర్తిగా ముక్కలు ముక్కలుగా విరిగిపోవడంతో పాలు ప్యాకెట్లని ప్రక్కన పెట్టేశామని, బయట పారబోసామని లబ్ధిదారులు తెలిపారు. అందులో నుంచి ఓ పాలు ప్యాకెట్‌ను అంగన్వాడీ కేంద్రంలో మరిగించగా ఆ ప్యాకెట్ పాలు కూడా పూర్తిగా ముక్కలు, ముక్కలుగా మారిపోయింది. వెంటనే సంబంధిత సూపర్వైజర్ సంధ్య, అంగన్వాడి సిబ్బందితో ఈ స్టాక్ ఎప్పుడు వచ్చిందని వాటి బ్యాచ్ నెంబర్ ను చూడండి అంటూ శోభారాణి ఆరా తీశారు. 235 నెంబర్‌పై వచ్చిన స్టాక్ మొత్తం ఇదే పరిస్థితిని నిర్ధారిం చుకున్నారు. అనంతరం పిఓ విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ పరిశ్రమ నుండి వచ్చిన బ్యాచ్ నెంబర్ 235 గల పాలు ప్యాకెట్లు స్టాక్ మొత్తం ఇలానే జరుగుతుందని, వెంటనే దీనిపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లామని, అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చిన పాలు ప్యాకెట్లను రికవరీ చేసుకొని, త్వరలోనే కొత్త స్టాక్‌ని లబ్ధిదారులకు అందజేస్తామని పీవో శోభారాణి తెలియజేశారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్

పాఠశాలల శానిటరీ వర్కర్ల సమస్యలపై వినతి

విశాలాంధ్ర - పొందూరు: మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల స్కూల్ శానటరీ వర్కర్ల సమస్యలపై పొందూరు మండల ఎంఈఓ పట్నాన రాజారావుకు సోమవారం వినతిపత్రం అందించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రత చేస్తూ జీవనం సాగించే వర్కర్లకు నాలుగు నెలలు దాటినా ఏనాడు సకాలంలో జీతాలు అందడం లేదని జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు రాంబిల్లి సత్యనారాయణ అన్నారు. చాలీచాలని జీతంతో బ్రతకడం సాధ్యం కాని సమయంలో "మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు" కష్టకాలంలో జీతాలు లేక పస్తులు తప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ శానిటరీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కోరాడ పార్వతి, నల్లా పద్మ, డొంక రాజు తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ రోగులకు మెరుగైన సేవలందించాలి

విశాలాంధ్ర - సోంపేట: సోంపేటలో గల డయాలసిస్ కేంద్రంలో పలు సమస్యలు నెలకొన్నాయని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని వైసీపీ నేత సాడి శ్యాం ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం సోంపేట డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో 19 యంత్రాల సహాయంతో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా 15 మంది రోగులు డయాలసిస్ సేవల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో డయాలసిస్ యంత్రాలను పెంచాలని సూచించారు. బారువలో 6.60 కోట్ల వ్యయంతో సామాజిక ఆసుపత్రి నిర్మాణ పనులు వైసీపీ ప్రభుత్వంలో పూర్తి చేయడమైనదని మిగతా కొద్దిపాటి పనులు పూర్తి చేసి కొత్త భవనాలను వినియోగంలోకి తీసుకు రావాలని కోరారు.

కోడి పందేల్లో రూ.45,420 స్వాధీనం

విశాలాంధ్ర - నరసన్నపేట: మండలంలో లుకులాం గ్రామ సమీపంలో వున్న వంశధార నది ఒడ్డున ఆదివారం రాత్రి కోడి పందేల్లో పాల్గొన్న వ్యక్తులను ఎస్.ఐ సిహెచ్.దుర్గాప్రసాద్ పోలీసుల బృందంతో పట్టుకున్నారు. కోడి పందేల్లో పాల్గొన్న మోతే శ్రీనివాసరావుతోపాటు మరో 16 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 13మోటార్ సైకిళ్ళు, 8కోడి పుంజులు, 15 మొబైల్ ఫోన్లు, నగదు రూ.45,420, ఒక కోడి కత్తె స్వాధీనం చేసుకున్నారు. వీరందరిపై ఎస్.ఐ దుర్గా ప్రసాద్ కేసు నమోదు చేశారు.

30 శాతం ఐఆర్ ప్రకటించాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణ మూర్తి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: 11వ వేతన సవరణ గడువు 2023 జూలైతోనే ముగిసిందని గడువు ముగిసి 15 నెలలు గడిచినా ఇంతవరకూ పన్నెండవ వేతన సవరణ ఊసే లేదని వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణ మూర్తి కోరారు. ఉద్యోగుల ఓట్లుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల గోడు వినే అవకాశమే ఇవ్వకుండా ఇంతవరకూ ముఖ్యమంత్రి ఉద్యోగులతో సమావేశమే ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కూటమి ప్రభుత్వానికి ఎంతమాత్రం తగదన్నారు. ఉపాధ్యాయ సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలో పలు పాఠశాలలను సోమవారం సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముద్దాడ నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఉన్న అన్నిరకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలపై ఒక్క మాట కూడా మాట్లాడని సిఎం వైఖరి చూస్తుంటే ఏరు దాటాక తెప్ప తగలేసిన ఛందంగా ఉందని ప్రభుత్వాన్ని విమర్శించారు. పెండింగ్ డిఎలు, పెండింగ్ డిఏ ఏరియర్స్ 25వేలకోట్ల బకాయిలు ఏళ్ల తరబడి మూలుగుతున్న ఏపీజీయల్ఐ, పియఫ్ రుణాలు, సీపీయస్ రద్దు హామీ వంటి ప్రధాన అంశాలేవి ముఖ్యమంత్రికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులకు రావలిసిన ఆర్థిక బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని, తక్షణమే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి పి.తమ్మినాయుడు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి.రమణ, ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్‌పై విజయం సాధ్యం: కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: జిల్లాలో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యం అనే గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని, తీవ్రమైన కేసులను పీహెచ్‌సీలకు తరలిస్తారని పేర్కొన్నారు. అవసరం మేరకు వైద్య కళాశాలలకు సిఫారసు చేస్తారని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు పైబడిన వారు సుమారు 17 లక్షల మందికి పైగా ఉండవచ్చునని అంచనా వేస్తున్నామని వారందరికీ స్క్రీనింగ్ చేయను న్నట్లు వెల్లడించారు. ఈ స్క్రీనింగ్‌లో ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, వైద్యాధికారులు, గైనకా లజిస్ట్‌లు పాల్గొంటారని తెలిపారు. గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో డిఎంహెచ్వో బి మీనాక్షి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

- సోమవారం గ్రీవెన్స్‌కు 53 వినతులు :

ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టం, పి జి ఆర్ ఎస్)కు 53 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్, అర్జీదారుల నుండి వినతులను స్వయంగా స్వీకరించారు. రీఓపెన్ గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టి చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులు ఆదేశించారు. వినతులు సకాలంలో పరిష్కరించవలనని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను రిజిస్టర్ నందు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. దరఖాస్తుదారుడు కోరిన సమస్యకు అనుగుణంగా ఎండార్స్మెంట్ స్పీకింగ్ ఆర్డర్ కచ్చితంగా దరఖాస్తుదారులకు అందజేయాలని స్పష్టం చేశారు.

సుడా చైర్మన్ రవికుమార్‌కి మిత్రో అభినందనలు

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట: శ్రీకాకుళం పట్టణ అభివృద్ధి సంస్థ సుడా చైర్మన్‌గా నూతనంగా కొరికాన రవికుమార్‌ను రాష్ట్రప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కల్యాణ్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణలకు లయన్ డా॥ఎం.కె.మిత్రో కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కొరికాన రవికుమార్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపతి, ఎ.రమా, శైలజ, భాస్కరరావు, శ్రీను, రమణమూర్తి, అప్పలనాయుడు, అప్పలస్వామి, ప్రసాదు, ముకుంద, వాసవి, దేవికా, సాయి, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో జాతీయ విద్యా దినోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ మౌలానా అబుల్ కలామ్ ఆజాజ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. వీరిరువురు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో విద్యా వ్యవస్థకు గొప్ప పునాదులు అజాజ్ వేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.వేణు, ఎన్ఎస్ఎస్ పీఓ ఎల్.మోహనరావు, ఏపీఓ పి.పైడిరాజు పాల్గొన్నారు.

ఆఫ్‌షోర్‌కు బడ్జెట్ కేటాయింపు

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే శిరీష

విశాలాంధ్ర - పలాస: పలాస మండలం రేగులపాడు వద్ద నిర్మిస్తున్న ఆఫ్ షోర్ రిజర్వాయర్ నిర్మాణానికి మళ్లీ వడివడిగా అడుగులు పడుతున్నాయని, ఇందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం తొలివిడతగా రూ.35 కోట్లు మంజూరు చేయడం ఆనందంగా ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మంగళగిరిలో నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రకటన విడుదల చేశారు. ఆఫ్‌షోర్ నిర్మాణ పనులపై గత ఐదేళ్లుగా కాకమ్మ కబుర్లు చెబుతూ అప్పటి వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా రైతుల శ్రేయస్సును కోరుకుంటోందని, అందుకే 2014 నుంచి 2019 వరకు ఆఫ్ షోర్‌కు వందలాది కోట్ల రూపాయల నిధులను అప్పటి టీడీపీ ప్రభుత్వం కేటాయించినట్లు గుర్తు చేశారు. తర్వాత వచ్చిన వైసీపీ ఆఫ్‌షోర్ పూర్తి చేస్తామని ఏడాదికి రెండుసార్లు ప్రకటనలు ఇచ్చారే తప్ప తట్టెడు మట్టి వేయలేదని ఆక్షేపించారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఆ ప్రాజెక్ట్‌కు మళ్లీ జీవం పోశారని కొనియాడారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ప్రజా ఫిర్యాదులకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి

- అదనపు ఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రజా ఫిర్యాదులకు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమంలో 49 ఫిర్యాదులు అందాయి. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి 49 ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడారు. ఫిర్యాదుదారుల అర్జీలు, వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్స్ ద్వారా తక్షణమే తెలియపరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలన్నారు.

ఎండల మల్లన్నను దర్శించుకున్న జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో స్థానిక రావివలస గ్రామంలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ ఎండల మల్లికార్జున స్వామి కార్తీకమాస ద్వితీయ సోమవారం సందర్భంగా టెక్కలి నియోజక వర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ ఎండల మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించు కున్నారు. అనంతరం ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసు కోవాలని అధికారులకు, గ్రామంలో ఉన్న జన సైనికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పటిష్టంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసి నాయుడు
- సిఐడి ఆధ్వర్యంలో శివాని కళాశాలలో వర్క్ షాప్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు, దాడులు నిరోధించటానికి, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు భారత ప్రభుత్వం ఎస్సి, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం పటిష్టంగా అమలు చేస్తున్నదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. బాధితులకు తగిన రక్షణ, పునరావాసం, వివక్షత, వేధింపులనుంచి రక్షణ కల్పించడం దీని లక్ష్యమని, ఈ చట్టంపై సంపూర్ణ అవగాహన చేసుకొని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధనా విభాగం (ఏపి, సిఐడి), విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో చిలక పాలెం, శివాని ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్సి ఎస్టి అత్యాచార నిరోధక చట్టం-1989పై ఒక్క రోజు వర్క్ షాపు సోమవారం నిర్వహించారు. సిఐడి అదనపు ఎస్పీ ప్రేమ కాజల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సన్యాసి నాయుడు మాట్లాడుతూ సుమారు 35 ఏళ్ల క్రితం ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ, దీనిపై ఇప్పటికీ చాలా మందికి సంపూర్ణ అవగాహన లేదని చెప్పారు. ఎస్సి, ఎస్టిల సంరక్షణ కోసం చేసిన ఈ చట్టంవల్ల ఎంతో మందికి ప్రయోజనం చేకూరిందని, వారి హక్కులు పరిరక్షణ జరిగిందన్నారు చెప్పారు. కొన్ని ఇతర చట్టాల మాదిరిగానే అప్పడప్పుడూ ఈ చట్టాన్ని కూడా దుర్వినియోగం చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికీ పలు చోట్ల అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, జిల్లాకు చెందిన జస్టిస్ పున్నయ్య చేసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. ఈ కేసుల్లో కోర్టు ఫీజు పూర్తిగా మినహాయింపు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న టెక్కలి, కొత్తూరు, పలాస జూనియర్ సివిల్ జడ్జిలు చక్రవర్తి, వాణి, వి.మాధురిలు మాట్లాడుతూ ఎస్సి, ఎస్టిల రక్షణ కోసం రూపొందించిన ఈ చట్టంపై ఉన్న అపోహలను తొలగించి, పలు ఉదాహరణలు వివరించారు. పలు సెక్షన్లు, చాప్టర్లపై విశదీకరించారు. నేటి విద్యార్థులంతా కుల వివక్షత, అంటరానితనం తదితర సామాజిక దురాగతాలను రూపుమాపేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. సిఐడి, విశాఖ అదనపు ఎస్పి జి.ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ, వర్క్ షాప్ నిర్వహణ వెనుక ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టంపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో వివిధ చోట్ల ఏపి,సిఐడి ఆధ్వర్యంలో సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పరిధిలో మొదటి సదస్సును అనకాపల్లి, రెండోది ఎల్.కోట, మూడోది శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చట్టాన్ని వివరిస్తూ తమ విభాగం ప్రత్యేకంగా ప్రచురించిన పుస్తకాలను కూడా పంపిణీ చేస్తున్నామని, విద్యార్థులకి చట్టంపై అవగాహన కోసం పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కులం ఆధారంగా ఎవరినీ చిన్నచూపు చూడకూడదని, వేధింపులకు గురి చేయకూడదన్నదే ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కుల వివక్షత అన్నది హీనమైన నేరమని, వివక్షతను చూపిస్తే ఈ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సదస్సులో ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాజు, సిఐడి నుంచి డీఎస్పీ ఎంఎస్ భూపాల్, సీఐలు బివిడి ప్రసాద్, వై.రవి, అవతారం, ఎస్ఐ స్వర్ణలత, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కృష్ణవేణి, జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కంత వేణు, అంబేద్కర్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో కార్తీక సోమవారం సందడి

విశాలాంధ్ర - జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో కొలువైయున్న శ్రీ మధ్యేశ్వర స్వామిని కార్తీక మాసం రెండవ సోమ వారం అనేక ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తడంతో శ్రీముఖలింగం లో సందడి కనిపించింది. తెల్లవారుజామున మూడు గంటల సమయానికి స్వామివారి తలుపులు తెరిచే సమయంలో దేవాలయ శాశ్వత ధర్మకర్త పర్లాకిమిడి మహారాజ్ వారి పేరున ప్రథమ ప్రథమ పూజ నిర్వహించారు. అనంతరం భక్తుల పూజలు జరుపుకున్నారు ఆలయ గర్భగుడిలో భక్తులకు ఇబ్బంది లేకుండా గాలి కోసం ఫ్యాన్లు ఆలయ ప్రాంగణంలో భక్తులు నీడనిచ్చే శ్యామ్యాన్లు దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి పి ప్రభాకర్ రావు సిబ్బంది ఏర్పాటు చేశారు. లైన్ లో ఎటువంటి ఇబ్బందులు కల క్కుండా స్థానిక పోలీసులు భద్రత ఏర్పాటు చేపట్టారు. తు పాన్ ప్రభావం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చ రించడంతో రైతులు పొలాల్లో ఉండడంతో గ్రామస్థాయిలో శివాలయాలు కు భక్తుల తాకిడి తగ్గిందని అంటున్నారు.

పశుజాతుల నమోదు ప్రారంభం..

విశాలాంధ్ర - టెక్కలి/కోటబొమ్మాళి : 21వ అఖిల భారత పశుగణన 2024లో భాగంగా సోమవారం మండలంలో కృష్ణపురం గ్రామాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ ఎం లోకనాథం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న గేదెలు, ఆవులు, వాటి జాతులు కోళ్ల వాటి జాతి రకాలు, గొర్రెలు, మేకలు, కుక్కలు, పందులు, మొదలగు తదితరి పశు జాతులను నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువుల సంఖ్యను బట్టి వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు సరఫరా జరుగుతుందని అన్నారు. గ్రామాలలో ఉన్న రైతులు కచ్చితంగా పశువులు యొక్క సమాచారాన్ని మరియు సహకారాన్ని ఎన్యుమరేటర్లకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుదు పశువైద్యాధికారి డాక్టర్ ఎల్ కిరణ్ కుమార్, పశుసంవర్ధక సహాయకురాలు సిహెచ్ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ హెచ్చరికతో రైతుల్లో ఆందోళన

విశాలాంధ్ర - జలుమూరు : తుఫాన్ ప్రభావం తాకుతుందని వాతావరణ కేంద్రం హెచ్చరించడంతో పలు ప్రాంతాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికి వచ్చిన పంట సకాలంలో ఇంటికి తెద్దామని ఆలోచనతో ఉన్న రైతులకు వర్ణ దేవుడు ప్రభావం చూపితే నాశనం అయిపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. కోయని వరుసలు పొలాల్లో ఉన్న నష్టం ఉండదని కోసిన వరిచేలు పొలాల్లో ఉన్నాయని అవి వర్షం తాగితే ధాన్యం దిగుబడి పోతుందని అనేక ప్రాంతాల రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ హెచ్చరికతో పొలాల్లో ఉన్న ఓదిని కుప్పలుగా ఏర్పాటు చేసుకొని ఫలితాలు కప్పుతూ ఆందోళన పడుతున్నారు.

బెల్ట్ షాపుల నిర్వాహకులపై కేసులు

విశాలాంధ్ర - సోంపేట : గ్రామాల్లోను, పట్టణాల్లోను మద్యం బెల్ట్‌షాపులు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సోంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.బేబీ తెలిపారు. ఇసకలపాలెం గ్రామంలో బెల్ట్‌షాపులపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పున్నయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సీఐ బేబీ మాట్లాడారు. గ్రామాల్లో మద్యం దుకాణాలు నిర్వహించడం గాని, వీటి కోసం గ్రామస్తులు వేలం పాటలు నిర్వహించడం గాని చట్ట విరుద్ధమని తెలిపారు. అటువంటి చర్యలకు పాల్పడితే బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గడచిన పది రోజుల్లో సోంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 5 బెల్ట్‌షాపులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఒక ఐడి కేసుతో పాటు బెల్లంఊట ధ్వంసం కేసులు నమోదు చేసి ఆరుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని రంగాలకు పెద్దపీట

జనసేన నాయకులు కోత పూర్ణచంద్రరావు

విశాలాంధ్ర - పలాస : కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పలాస నియోజక జనసేన నాయకులు పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్ర రావు అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు బడ్జెట్‌లో సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు ఎంతో భరోసా కల్పిస్తుందని అన్నారు. అలాగే విద్యారంగానికి, వైద్య, స్కిల్ డెవలప్ మెంట్,పంచాయితీ రాజ్, ఉమేన్ అండ్ చిల్డ్రన్ డెవలప్ మెంట్, మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్,హౌసింగ్ అండ్ వాటర్ రిసోర్స్ ఇరిగేషన్,ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్,యూత్, స్పోర్ట్స్, టూరిజమ్, పోలీస్ డిపార్ట్ మెంట్ ఫారెస్ట్ అండ్ ఎన్విరాల్ డిపార్ట్ మెంట్, రెవిన్యూ, ఎలక్ట్రికల్, కెప్టెల్ ఎక్సపెన్సిస్, ఇలా ప్రతి రంగాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలోచన సరళితో గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిననందుకు వారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అందరికి ఆమోగ్యదాయకమైన బడ్జెట్ ను ప్రవేశ పెట్టడంతో ఇక రాష్ట్రం ప్రగతి పథంలో పరిగెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇది ఒక అనుభవశాలికి ఉన్న ఘనతని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును కొనియాడారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనతో రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటున్నానని కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

దేశ విద్యాభివృద్ధికి బీజం వేసిన స్ఫూర్తిదాత మౌలానా

విశాలాంధ్ర - శ్రీకాకుళం : భారతదేశ స్వాతంత్ర సమరంలో కీలకపాత్ర పోషించడంతో పాటు దేశ విద్యాభివృద్ధికి పటిష్టమైన బీజం వేసిన స్ఫూర్తిదాత భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని వక్తలు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో యూజీసీతో పాటు ఐఐటీ ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. శ్రీకాకుళం పట్టణంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో భారతరత్న అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విగ్రహ దాతలు మహిబుల్లాఖాన్తో పాటు ప్రముఖులు సురంగి మోహన్రావు, మేడూరి ప్రసాదరావు, పొన్నాడ రవికుమార్, కొంక్యాన వేణుగోపాల్ తదితర బృందం మౌలానా విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సురంగి మోహన్రావు, ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం పరితపించిన దేశభక్తుడు మౌలానా అన్నారు. మత సామరస్యం దేశంలో పటిష్టంగా ఉండాలని చివరి వరకు ఆశించిన మానవతామూర్తి అని కొనియాడారు. గాంధీ, నెహ్రూలతో సన్నిహిత సంబంధాలు ఉన్న మౌలానా స్వాతంత్ర్య అనంతరం 11 ఏళ్ల పాటు దేశ తొలి విద్యాశాఖామంత్రిగా పనిచేసి ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర వహించారన్నారు. విగ్రహ దాత మహిబుల్లాఖాన్ మాట్లాడుతూ దేశ సాహిత్య విద్యా వికాసం కోసం మౌలానా చేసిన కృషి చిరస్మరణీయమైనదన్నారు. మహమ్మదీయ సంప్రదాయ పద్ధతిలో విద్యాభ్యాసం జరిగినప్పటికీ పరమత సహనాన్ని ఆయన పాటించారన్నారు. మైనార్టీ సంఘ పెద్దలు అమీరుల్లాబేగ్ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పైడి హరనాథరావు, వివిధ రంగాల ప్రముఖులు నిక్కు అప్పన్న, పందిరి అప్పారావు, కొమ్ము రమణమూర్తి, నక్క శంకరరావు, శాసపు జోగినాయుడు, పెంకి చైతన్యకుమార్, షాన్ తదితరులున్నారు.

శివనామ స్మరణతో మారుమ్రోగుతున్న శైవక్షేత్రాలు

విశాలాంధ్ర - కవిటి : కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని కవిటి,జగతి, బొరివంక,కపాసుకుద్ది,నెలవంక గ్రామాలలోని శివాలయాల్లో కార్తీక సోమవారం సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగుతున్నయి. శివాలయాలకు భక్తులు పోటెత్తారు. రెండవ సోమవారం కావడంతో తెల్లవారుజాము నుండి ఆలయాలు వద్ద భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు బారులు తీరారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను ఆలయ అర్చకులు నిర్వహించారు.నెలవంక గ్రామములో రెండవ సోమవారం సందర్భంగా మహిళలచే శివ కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వ హించారు. రాత్రి కి తీరు విధుల్లో భాగంగా కోలాటంతో శివ పార్వతులకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువజన సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అనంతపురం సందర్శించడం మా అదృష్టం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం అనంతపురంలో జరుగుతున్న శ్రీవేద గాయత్రి మహా యజ్ఞాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. పవిత్ర కార్తీకమాసంలో 9 రోజుల పాటు లోకకళ్యాణం కోసం ఇటువంటి మహాయజ్ఞం నిర్వహిస్తున్న అనంతపురం గ్రామస్తులను మంత్రి అభినందించారు. మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు యజ్ఞశాలలో యజ్ఞ సామాగ్రిని అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా అనంతపురం గ్రామం యావత్తు తెలుగుదేశం పార్టీ అంకితబద్ధులై ఉండడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రతి ఎన్నికల్లోను నూటికి నూరుశాతం టీడీపీకి మద్దతునిచ్చి పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న అనంతపురాన్ని ఎన్నటికి మర్చిపోలేమని అన్నారు. గ్రామంలో గతంలో కళ్యాణ మండపం నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వం సహాయ సహకారాలు అందించిందని ఇప్పుడు కూడా పై అంతస్తు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నుంచి వినతిపత్రాలు కూడా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీకే నాయుడు, సూరాడ చంద్రమోహన్, బీన ఆనంద్, చిత్రాడ శ్రీనివాస్, చిత్రాడ శేఖర్, దూసి మధుబాబు, గ్రామ సర్పంచ్ బూర్లె లక్ష్మి లింగరాజు, గ్రామపెద్దలు మామిడి గురుమూర్తి, బూర్లె ధర్మారావు, మామిడి దేవరాజు, దేవాడ మోహనరావు, గ్రామ యువకులు, చుట్టుప్రక్కల మండలాల నుంచి టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ విద్యా దినం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బహుభాషాకోవిదుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, సాహిత్యవేత్త, అయిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారతదేశానికి మొదటి విద్యా శాఖ మంత్రిగా సమర్ధవంతంగా దేశంలో ఉచిత విద్యా విధానాన్ని అమలు చేశారన్నారు. దేశంలో ఐఐటిలు, జామియా ఇస్లామియా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారని తెలిపారు. ఆజాద్ సేవలకు భారత ప్రభుత్వం 1992వ సంవత్సరంలో భారతరత్న పురస్కారంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, డా.జి.రవికుమార్, పి.సిహెచ్. వేంకటేశ్వరరావు, కె.రెయ్యమ్మ, పూజా భరద్వాజ్, పల్లవి, పరమేశ్వరరావు, పవిత్ర, రాంబాబు, వాసుదేవరావు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాలో 22 మంది ఎంపిక

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో సుమారు 22మంది విద్యార్థులు పలు ప్రైవేటు సంస్థలకు ఎన్నికయ్యారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాకు 3 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ ఉద్యోగ మేళాకు నియోజకవర్గం నుండి సుమారు 53మంది హాజరు కాగా, 22మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.లత మాట్లాడుతూ ఉద్యోగ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, నిరుద్యోగ సమస్యను పరిష్క రించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఉద్యోగ మేళాలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఉరిటి సాయికుమార్‌తో పాటు కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ కార్యాయం ప్రారంభం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మెయిన్‌రోడ్డులో హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ నూతన కార్యాలయ భవనం సోమవారం ప్రారంభించారు. స్టేట్‌బ్యాంక్ సమీపంలో శివసాయి బంగారం షాపు పైన నూతన కార్యాలయ భవనాన్ని హెచ్‌పిసిఎల్ సేల్స్ ఆఫీసర్ కందుల శ్రీహర్ష ప్రారంభించారు. బుధవారం నుంచి గ్యాస్ లావాదేవీలు కొత్త కార్యాలయం నుంచి ప్రారంభమవుతాయని డీలర్ కొంచాడ సాయినాథ్ తెలిపారు.

లయన్స్ ఆధ్వర్యంలో ప్రసాదం వితరణ

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక పాత బస్టాండ్‌లో ఉన్న శ్రీ ఉమామహేశ్వర స్వామివారి ఆలయంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. రెండవ కార్తీక సోమవారం సంధర్భంగా భక్తులకు అందించిన ఈ ప్రసాద వితరణలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహు, కార్యదర్శి, సాయిరాం, కోశాధికారి, బుజ్జి, ప్రతినిధులు, ఆర్.సి.రంగనాథ్, కాశిన రమేష్, పొట్నూరు రమేష్, బోయిన బాలకృష్ణ, భార్గవ్, అరుణ్‌దీప్, వేంకటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో రోహిత్‌కు బహుమతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం రుంకు హను మంతుపురం గ్రామానికి చెందిన లోల రోహిత్, రాష్ట్ర స్థాయి టెన్నికాయట్ పోటీల్లో పాల్గొని తృతీయ స్థానం సంపాదించి బహుమతి పొందారు. ఏలూరు లో జరిగిన రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో టెన్నికోయిట్ విభాగంలో శ్రీకాకుళం అంపోలు జ్యోతి బాపులే స్కూల్ లో చదువుతున్న లోళ్ళ రోహిత్ పాల్గొన్నారు. సంతబొమ్మలి మండలం రుంకుహను మంతుపురం గ్రామానికి చెందిన ఈ విద్యార్థి తల్లి, దండ్రులు వ్యవసాయ కూలీలు. ఇంతటి విజయం సాధించడం లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి మరువలేనిదనీ రోహిత్ అన్నారు. విద్యార్థి విజయం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

విశాలాంధ్ర - నందిగాం : నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండని ఎంపీడీవో టి రాజారావు అన్నారు స్థానిక వెలుగు కార్యాలయంలో డ్వాక్రా సంఘాలు మహిళలకు అక్షరాస్యత (ఉల్లాస్) ఒక్కరోజు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోపి బాల ఏపిఎం మనోరత్నం తదితరులు పాల్గొన్నారు.

దుర్గ్ నుండి బరంపురం వరకు రైలు నడపాలి

సంఘర్ష్ సమితి అధ్యక్షులు కర్రి ఉమా శంకర్ రావు

విశాలాంధ్ర - పలాస : చత్తీస్ ఘడ్ దుర్గ్ నుండి పలాస మీదుగా ఒడిశా బరంపురం వరకు రైలు నడపాలని సంఘర్ష్ సమితి అధ్యక్షులు కర్రీ ఉమా శంకర్ రావు కోరారు. సోమవారం రైల్వే సమస్యల పరిష్కారం కోసం అంబేద్కర్ పార్క్ సెక్టార్-1 ఖిలాయ్ ఛత్తీసఘడ్ లో ఆంధ్ర ఉత్కల్ సంఘర్ష్ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు సమస్యలు పరిష్కారానికి సంఘర్ష్ సమితి కార్యవర్గ సభ్యులు శ్రీకాకుళం ఎంపీ,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసేందుకు త్వరలో న్యూఢిల్లీకి వెళ్లి కేంద్ర రైల్వే మంత్రిని కూడా కలసి దుర్గ్ నుండి పలాస, బర్హంపూర్ వరకు కొత్త రైలు నడపాలని డిమాండ్ చేస్తామన్నారు. ఈ విషయమై గతంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును డోకులపాడు మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణతో కలిసి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఖిలాయి ఛత్తీస్గడ్ నుండి రైలు సౌకర్యం లేక ప్రవాసాంధ్ర ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని వారి కోసం దుర్గ్ నుండి పలాస, వయా విజయనగరం మీదుగా బర్హంపూర్ వరకు కొత్త రైలు సౌకర్యము ప్రారంభించాలని కోరారు.ఈ సమావేశంలో సభ్యులు బర్రి జోగారావు, మద్దు అప్పారావు, చిగిటి గణపతి, పిట్ట దుర్యోధనరావు, పిట్ట జగదీష్ రావు, వాసుపల్లి వైకుంఠరావు, మూగి వెంకటరావు, వడ్డి అప్పారావు, వి. కనకారావు, లండ చైతన్య, బొంది కుశ, బొంది కృష్ణారావు, ఎం గోపాల్ రావు యాదవ్, హెచ్ అప్పలస్వామి, మైలపల్లి ఈశ్వరరావు, మద్దు కామేశ్వరరావు, కొండ హరి, మద్దు జోగారావు, ధర్మారావు, వంక రాజారావులు పాల్గొన్నారు.

బీఆర్ఎయూలో యువ్ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్న యువ ఉత్సవ్-2024 కు సంబంధించి పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఉత్సవ్లో 7 కేటగిరీల్లో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తారు. 15-29 ఏళ్ల లోపు గల యువతీయువకులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర లని వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎం పికచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత, ఎస్వో ఆకట్ కె. సామ్రాజ్యలక్ష్మి, ఎన్వైకే జిల్లా యువజన అధికారి కె. వెంకట ఉజ్వల్, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్. ఉదయభాస్కర్, డాక్టర్ ఎం.అనూరాధ, అకడమిక్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ కె.స్వప్నవాహిని, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ డి.వనజ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద అర్హులకు అన్యాయం చేయకండి : పేరాడ తిలక్

విశాలాంధ్ర - టెక్కలి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలలో టెక్కలి నియోజకవర్గంలోని నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారులు, వైయస్సార్సీపి సానుభూతిపరులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని వీరికి న్యాయం చేయాలని టెక్కలి ఆర్డిఓ ను వైఎస్ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ తిలక్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.కృష్ణమూర్తి ని కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి సానుభూతిపరుల పైన, నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారుల పైన జరుగుతున్న దాడులు,400 మంది చిరుద్యోగులు తొలగింపు, హుదూద్ ఇళ్ల రద్దు, జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాల రద్దు, వ్యక్తిగత దాడులు, సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తూ గ్రామాల్లో ప్రజలను కూటమి నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి పేదలకు న్యాయం చేయాలని తిలక్ కోరారు. పలు సమస్యలపై ప్రస్తావిస్తూ న్యాయం జరగకుంటే తాము న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆర్డీవోకు తెలిపారు. సమస్యల దర్యాప్తు చేసి పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని ఆర్డిఓ హామీ ఇచ్చారు. అనంతరం తిలక్ విలేకరులతో మాట్లాడుతూ ఐదు నెలల కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రి అచ్చన్నాయుడు ఆదేశాల మేరకు అధికారులు నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. దీనికి అచ్చన్నాయుడే బాధ్యత వహించాల్సి ఉంటుందని, భవిష్యత్తులో ఇలాంటి దురాగతాలకు పాల్పడితే తీవ్రంగా ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి న్యాయం చేస్తామని తిలక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల ఎంపీపీ ప్రతినిధి అట్ల రాహుల్, కోటబొమ్మాళి ఎంపీపీ ప్రతినిధి రొనంకి మల్లయ్య, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సత్తారు సత్యం, సంపతరావు హేమ సుందర్ రాజు, బుడ్డ మోహన్ రెడ్డి,నందిగాం మండల పార్టీ అధ్యక్షులు తమరి ఫాల్గుణరావు, జేసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, సర్పంచ్ లు మార్పు నాగభూషణం, కాళ్ల సంజీవ్, బొమ్మాలి గున్నయ్య, పోలాకి మోహన్ రావు,జీరు బాబూరావు, నందిగాం మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, బెండి ఉదయ్, ధర్మారావు, పంగ రామయ్య, నాలుగు మండలల కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.